

# రేపు శ్రీశ్రీ జయంతి సభ

**ప్రజాశక్తి-తిరుపతి సిటి**

సాహితీ స్రవంతి-వేమన విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో శ్రీశ్రీ జయంతి వేడుకను ఈ నెల 30న నిర్వహించనున్నట్లు వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎం.నాగార్జున శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం ఐదు గంటలకు జరిగే సభకు అధ్యక్షులుగా ఎస్‌వియు ఓఆర్‌ఐ పిసి.వెంకటేశ్వర్లు, ఉపన్యాసకులుగా రాయలసీమ పోరాట సమితి అద్యక్షులు భూమన్, సీనియర్ జర్నలిస్టు రాఘవశర్మ, మానసవికాసవేదిక కన్వీనర్ సాకం నాగరాజు, తిరుపతి బాలోత్సవం గౌరవాధ్యక్షులు టెంకాయల దామోదరం, ప్రముఖ రచయిత డాక్టరు విఆర్.రాసాని, ఆఫీసర్ క్లబ్ అధ్యక్షులు డాక్టరు టి.రామచంద్రారెడ్డి, సాహితీ స్రవంతి కన్వీనర్ ఓవి రమణ హాజరవుతారని తెలిపారు.

# కొట్టికొట్టి..చేతులు నొప్పి..!




## 12 గంటలు పనిచేస్తే రూ.250 కూలి
## చింతపండు మహిళా కార్మికుల వెట్టిచాకిరీ

**ప్రజాశక్తి - పుంగనూరు**

**పుంగనూరు పట్టణంలో చింతపండు మహిళా కార్మికుల వెట్టిచాకిరీ దారుణంగా ఉంది.. ఏళ్ల తరబడి చింతపండు కొట్టడంలోనే వీరు మగ్గిపోతున్నారు.. రోజుకు 12 గంటలు పనిచేసినా వారికి వచ్చే కూలి కేవలం రూ.200 నుంచి రూ.250 మాత్రమే. గతంలో సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం చేసిన సందర్భంగా కొంత కూలి పెంచుకోగలిగారు. ఇక్కడ పనిచేసే మహిళా కార్మికులు దీర్ఘకాలికంగా నడుము నొప్పి, కాళ్లనొప్పితో ఇబ్బందులు పడుతున్నా ఇఎస్‌ఐ, పిఎఫ్ లాంటివేవీ వీరికి వర్తించవు.**

పుంగనూరు పట్టణం చింతపండు వ్యాపారానికి పెట్టింది పేరు. ఇతర రాష్ట్రాల నుంచి చింతపండును పుంగనూరుకు దిగుమతి చేసుకుని శీతలగిడ్డంగుల్లో నిల్వ ఉంచుతారు. సీజన్ ప్రారంభంలోనే చింతపండు వ్యాపారులు పక్క రాష్ట్రాల నుంచి చింతపండు కొనుగోలు చేస్తారు. ప్రధానంగా చింతపండును తుముకూరు, సిరా, అరసగిరి, మహారాష్ట్ర ,కర్ణాటక ,రాంచి, జగదల్పూర్ నుంచి దిగుమతి చేసుకుంటారు. పొట్టుకాయి తీసుకొచ్చి బండ పైన వేసి పొట్టు తీసి ఏసీలో పెడతారు. కట్టె కాయను పట్టణంలోని కుటీర పరిశ్రమ లాగా ప్రతి ఇంటిలోనూ చింతపండు పువ్వ పండు లాగా కొట్టడం జరుగుతుంది. మరి కొన్నిచోట్ల పెద్ద వ్యాపారస్తులు గోడౌన్లు లాగా పెట్టుకుని అందులో 10 నుండి 20 మంది వరకు కట్టు కాయను పువ్వ పండు లాగా కొడుతుంటారు. అక్కడ పనిచేసే మహిళా కార్మికులు ఉదయం ఇంట్లో అన్ని పనులు చూసుకుని 9 గంటలకు వస్తే రాత్రి 8 గంటలకు తిరిగి ఇంటికి వెళతారు. రోజంతా కష్టపడితే వీరికి 200 నుండి 250 రూపాయలు వరకు వస్తుంది. మహిళా కార్మికులు ఒకే చోట కూర్చోవడంతో దీర్ఘకాలిక వ్యాధులు వీరిని వేధిస్తూ ఉంటాయి. మోకాలు నొప్పులు తదితర వ్యాధులు నిరంతరం వీరిని వెంటాడుతుంటాయి. గత నాలుగు సంవత్సరాలుగా చింతపండు గిట్టుబాటు ధర లేక వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది సీజన్ ప్రారంభంలో వ్యాపారులు కొనుగోలు చేసినా ఎలా ఉంటుందో వ్యాపారం చెప్పలేమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండీలలో పనిచేసే మహిళా కార్మికులు యజమానులు వారికి 30 కేజీలు పువ్వ పండు, 20 కేజీలు కట్టే కాయను ప్రతిరోజూ ఇవ్వడం జరుగుతుంది. వీరు దీనిని శుభ్రపరచి అర్ధ కేజీ చపాతి రూపంలో తయారుచేసి ప్యాకింగ్ చేస్తారు. వీరికి రోజుకు 250 రూపాయలు మాత్రమే వస్తుందని చెబుతారు. ప్రస్తుతం చింతపండు కట్టు కాయ మనువు అనగా 20 కేజీలు, కేజీ ధర 30 రూపాయలు పలుకుతుంది. ఫ్లవర్ కేజీ 60 నుండి 75 రూపాయలు, కరు పులి 100 రూపాయల నుండి 150 రూపాయలు, చపాతి 80 నుండి 100 రూపాయల వరకు ధరలు పలుకుతున్నాయి. గతంలో సిఐటియు ఆధ్వర్యంలో యూనియన్ ఏర్పాటు చేసి వారి సమస్యలపై పోరాడారు..అప్పట్లో పుంగునూరు పట్టణంలో చింతపండు కార్మికులు వేలాది మంది ఉన్నారని, వారికి గుజ్జు ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్యమాలు చేపట్టారు. మహిళా కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్సలు నిర్వహించారు.


కట్టె కాయలను సుత్తితో కొడుతూ...

### ఊహ తెలిసినప్పటి నుంచి ఇదే పని : డి.మచ్చమ్మ

నాకు ఊహ తెలిసినప్పటి నుంచి చింతపండు కొడుతూ జీవనం సాగిస్తున్నాను. రోజుకు దాదాపు 12 గంటల పాటు ఒకేచోట కూర్చుని పనిచేస్తుంటాం. దీంతో కాళ్లనొప్పులు విపరీతంగా ఉంటాయి. ఇంట్లో పనులు చూసుకుని ఉదయం గోడౌన్‌లో చింతపండు కొట్టడానికి వస్తే రాత్రి 8 గంటలకు తిరిగి ఇంటికి వెళతాం. రోజంతా పనిచేస్తే రూ.250 గిట్టుబాటవుతుంది. అనేకమార్లు ప్రభుత్వాలు ఆదుకుంటామని చెప్పారు. అయితే ఎలాంటి సహాయ సహకారాలు అందలేదు. మా పిల్లలు డిగ్రీలు, బిఇడి చేశారు. ప్రభుత్వం డిఎస్‌సి కూడా నిర్వహించలేదు.

### తొమ్మిది నెలల పాటు పని ఉంటుంది : సరస్వతమ్మ

నలభై ఏళ్లుగా చింతపండు కొట్టి జీవనం సాగిస్తున్నాం. ఇక్కడ పని చేయడం వల్లనే మా కుటుంబ జీవనం సాగుతోంది. చింతపండు గోడౌన్‌లో ఏడాదిలో దాదాపు తొమ్మిది నెలల పాటు పనులు ఉంటాయి. వర్షాకాల సమయంలోనూ, పండగలప్పుడు పనులు ఉండవు. ఎవరెవరో వస్తారు. మా బాధలన్నీ వింటారు. అయితే ఎవరూ ఏమీ చేయడం లేదు.

### పోరాటం చేసినపుడు రేటు కొంత పెరిగింది : ధనలక్ష్మి

చింతపండు మహిళా కార్మికుల కోసం సిఐటియు ఆధ్వర్యంలో యూనియన్ ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి ఉద్యమించాం. గతంలో చపాతి రేటు తక్కువ ఇచ్చేవారు. మేం చేపట్టిన ఉద్యమంతోనే రేటు కొంతమేర పెరిగింది. పాలకులు మాత్రం చింతపండు కార్మికుల బాధలు వినడం లేదు. కార్మికులందరినీ ఐక్యం చేసి గుజ్జు ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఉద్యమిస్తాం.

# బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

**ప్రజాశక్తి-గుడిపల్లి**



ద్రావిడ యూనివర్సిటీలో పనిచేస్తున్న 250 మంది బోధనేతర సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులుగా తమ న్యాయమైన సమస్యల కోసం పోరాటం చేస్తున్న సిబ్బందికి సిఐటియు మద్దతు తెలియజేస్తోందన్నారు. మూడు నెలల వేతనాలు, 12 నెలల అరియర్స్ ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లేదని చేతులు దులుపుకోవడం సరైనది కాదన్నారు. యూనివర్సిటీ అధికారులు ఏదో ఒక పద్ధతిలో సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీ ఉద్యోగులు చేసిన పోరాటాల ఫలితంగా వేతనాలు పెరిగితే అన్ని చోట్ల అమలు చేస్తున్నారని తెలిపారు. పెంచిన వేతనాలు ఇవ్వకపోగా ఉన్న వేతనాలను ఒక్కొక్కరికి రూ.3 వేల వరకు తగ్గించడం దుర్మార్గమన్నారు. యూనివర్సిటీలో స్వీపర్ దగ్గర నుంచి అన్ని రకాల పనులు చేస్తున్న బోధనేతర సిబ్బంది అంటే అంత చులకనా అని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కారం కోసం పోరాటానికి వెళ్తామని ముందుగానే తెలియజేసినప్పటికీ యూనివర్సిటీ అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. కుప్పంలో వున్న ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రతిపక్ష నాయకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుత కుప్పం ఎమ్మెల్సీ భరత్ లు ఉన్నప్పటికీ 250 మంది కార్మికుల గోడు వినిపించలేదా ప్రశ్నించారు. సంక్షేమ ప్రభుత్వం అని గొప్పలు చెప్పే నాయకులకు నెలలు తరబడి వేతనాలు ఇవ్వకపోవడం సంక్షేమ అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ద్రావిడ యూనివర్సిటీలో తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న బోధనేతర సిబ్బందికి బకాయిలు, అరియర్స్, పెంచిన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వారికి మద్దతుగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# 9న 'జగనన్నకు చెబుదాం' ప్రారంభం

**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్**

క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కార నిమిత్తం మే 9వ తేదీన జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి సీఎం జగన్ అన్ని జిల్లాల కలెక్టర్లతో స్పందన, రీ సర్వే, నాడు-నేడు, పేదలందరికీ ఇల్లు, జగనన్న విద్యా కానుక పంపిణీ తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రజా సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేందుకు 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి మే 9 నుంచి శ్రీకారం చుడుతున్నామని, ఒక హెల్ప్ లైన్ నెంబర్‌ను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ప్రత్యేక బందాలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తాయన్నారు. సిఎంఒ ఆఫీస్ నుంచి సెక్రటేరియట్, సెక్రటేరియట్ నుంచి జిల్లాస్థాయి, జిల్లా స్థాయి నుంచి డివిజన్, మండల స్థాయి వరకు జగనన్నకి చెబుదాం కార్యక్రమంపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణాల్లో దశలవారీగా పురోగతి సాధించేందుకు అవసరమైన అన్ని చర్యలు సకాలంలో చేపట్టాలన్నారు. అలాగే మే 25 నుంచి రెండో విడత రీ సర్వే ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించారు. పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యేలోగా నాడు నేడు పనులను పూర్తి చేయాలని, అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతులను జాప్యం లేకుండా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు చిత్తూరు జిల్లా నుంచి కలెక్టర్ సగిలి షన్మోహన్ పాల్గొని వివరిస్తూ జిల్లాలో పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా 66,091 ఇండ్లు వివిధ దశల్లో కలవని తెలుపుతూ సామూహిక గహప్రవేశాలకు ఇండ్లను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. నాడు- నేడు రెండో విడత పనులను వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు. జగనన్న భూ హక్కు భూ రక్ష పథకానికి సంబంధించి జిల్లాలో మొదటి విడతలో 134 గ్రామాలలో రీ పనులు పూర్తికాగా, స్టోన్ ప్లాంటేషన్ సంబంధించి 134 గ్రామాలకు గాను 90 గ్రామాలకు సర్వే రాళ్లు అందగా, 40 గ్రామాలలో సర్వే రాళ్లు నాటే ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. 50 గ్రామాలలో రాళ్లు నాటే ప్రక్రియ జరుగుతున్నదని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మి, డిఆర్‌ఒ ఎన్ రాజశేఖర్, జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, డిఆర్డిఎ పిడి తులసి, హౌసింగ్ పిడి పద్మనాభం, సమగ్ర శిక్ష ఎపిసి వెంకటరమణారెడ్డి, డీఈఓ విజయేంద్ర రావ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



# ఒడిస్సా వలస కూలీలకు వెట్టినుంచి విముక్తి

**ప్రజాశక్తి - వెదురుకుప్పం**

ఒడిస్సా రాష్ట్రం నుంచి వలస వచ్చి చిత్తూరు జిల్లాలోని వెదురుకుప్పం మండలంలో చిక్కుకున్న కుటుంబాన్ని సురక్షితంగా చిత్తూరు జిల్లా పోలీసులు. రెవెన్యూ అధికారులు. ఒడిశా చేర్పించిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక పోలీసుల వివరాల మేరకు... ఒడిశా రాష్ట్రానికి చెందిన నబిన్‌తాండి ఒక ఇటుకల తయారీ కేంద్రంలో అతని కుటుంబంతో సహా అందరూ పనిచేస్తూ ఉండేవారు. గత కొద్ది కాలంగా ఫ్యాక్టరీ యాజమాన్యం వారికి జీతం ఇవ్వక అక్కడి నుండి పంపించక చిత్రహింసలకు గురిచేస్తున్నారని, బలవంతంగా పని చేయిస్తున్నారని నబిన్ తాండి స్నేహితుడు ఒకడు ట్విట్టర్ వేదికగా గురువారం వారిని వీడియో చిత్రీకరించి ట్వీట్ చేశారు. ట్విట్టర్ వేదికగా వచ్చినటువంటి వీడియోను చూసిన చిత్తూరు జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి సంబందిత అధికారులను వెంటనే వారి సమస్యను పరిష్కరించమని ఆదేశాలు జారీ చేసారు. నగరి డిఎస్పీ రవి కుమార్, కార్వేటినగరం సి.ఐ. చంద్ర శేఖర్‌లు వెదురుకుప్పం ఎస్.ఐ. లోకేష్‌కు సమాచారం ఇవ్వగా వెంటనే వెదురుకుప్పం ఎస్.ఐ., డిప్యూటీ తహశీల్దార్ ఆర్ జయంత్ కుమార్ రెవెన్యూ సిబ్బందిని కలిసి ఇటుకుల తయారీ కేంద్రానికి వెళ్లి నబిన్ తాండి, వారి కుటుంబ సభ్యులను వారి పరిస్థితిని అడిగి తెలుసుకొని వెదురుకుప్పం ఎస్.ఐ ఇటుకల ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని మరోసారి ఇలాంటివి పునరావత్తం అయితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారికి రావాల్సిన మొత్తం డబ్బును అందించి, సురక్షితంగా ఒడిశాకు రైలు ఎక్కించారు. చిత్తూరు పోలీసు వారు సమయానికి సహాయం చేసినందుకు నబిన్ తాండి కుటుంబం ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ వెదురుకుప్పం ఎస్.ఐ.ని, రెవిన్యూ అధికారి జయంత్ కుమార్ ను అభినందించారు.

# అర్హులైన విద్యార్థులకు ఉపాధి శిక్షణ: కలెక్టర్

**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు విద్యతోపాటు అవసరమైన శిక్షణ అందించి ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దష్టి పెట్టిందని కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హెచ్‌సిఎల్ కంపెనీ ప్రతినిధులతో చేసుకున్న ఒప్పందం మేరకు ఉపాధి అవకాశాల కల్పనకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా వారికి అవసరమైన శిక్షణను అందించాలని, హెచ్‌సిఎల్ టెక్ బీ వారు ఈ దిశగా కషి చేయాలన్నారు. ఇందుకు డిఆర్‌డిఎ స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. కాన్ఫరెన్స్‌లో డిఆర్‌డిఎ పిడి తులసి, స్కిల్ డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్ గుణశేఖర్ రెడ్డి, హెచ్‌సిఎల్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



హెచ్‌సీఎల్ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్

# నగరపాలక స్టాండింగ్ కమిటీ సమావేశం

**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్**

నగరపాలక స్టాండింగ్ కమిటీ సమావేశం శుక్రవారం నగరపాలక కార్యాలయంలో జరిగింది. నగర మేయర్ ఎస్.అముద, కమిషనర్ జె అరుణ, స్టాండింగ్ కమిటీ సభ్యులు, డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, ఆర్ జి శ్రీకాంత్, సి.శోభ, బి.పూర్ణచంద్రరావు, ఎ.జి.సహదేవన్ పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా అజెండా, టేబుల్ అజెండా అంశాలపై చర్చించారు. పీసీఆర్ కళాశాల ప్రహరీ వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలం కేటాయించడం, సాధారణ నిధులతో పలు వార్డుల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్-2016 మేరకు కన్‌స్ట్రక్షన్ అండ్ డెమోలిషన్ ప్లాంట్ నిర్వహణను స్వయం సహాయక సంఘానికి కేటాయించడం తదితర నిర్ణయాలను తీసుకున్నారు. సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ ధనలక్ష్మి, ఎంహెచ్వో లోకేష్, ఏసీపీ రామకష్ణుడు, అధికారులు పాల్గొన్నారు.

### దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు

ప్రజలు, ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకే ప్రధాన కూడళ్లలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. శుక్రవారం పీసీఆర్ కూడలిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే, మేయర్ ఎస్ అముద, కమిషనర్ జె అరుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో తాగునీరు అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. ఎండ తీవ్రత దష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కమిషనర్ జె అరుణ మాట్లాడుతూ నగరంలో కలెక్టరేట్, మురుకంబట్టు, పీసీఆర్ కూడలిలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి మిగిలిన ప్రాంతాల్లోనూ చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, ఎంఈ ధనలక్ష్మి, ఎంహెచ్వో లోకేష్, డీఈలు పాల్గొన్నారు.

### క్షేత్రస్థాయిలో పక్కాగా పారిశుధ్య కార్యక్రమాలు

క్షేత్రస్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలని నగర కమిషనర్ జె అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. 32వ సచివాలయం పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం కమిషనర్ పర్యటించి పారిశుధ్య కార్యక్రమాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన మురుగునీటి కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని, ఖాళీ స్థలాలను శుభ్రంగా ఉంచుకోవాలని యజమానులకు నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. స్థానికంగా మురుగునీటి కాలువల నిర్మాణం, కల్వర్టులకు మరమ్మత్తులు చేపట్టాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. అనంతరం నగరపాలక సంస్థ చెత్త తరలింపు వాహనం లాగ్ బుక్, ట్రిప్ షీట్ ను తనిఖీ చేశారు. నగరంలో విద్యుత్ దీపాల ఆధునీకరణలో భాగంగా ప్రధాన ప్రాంతాల్లో అధిక వెలుగునిచ్చే విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా గాంధీ విగ్రహ కూడలిలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పూర్ణచంద్రరావు, ఎంహెచ్వో లోకేష్, ఏసీపీ రామకష్ణుడు, డీఈ రమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిన్నయ్య, ఇతర అధికారులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

### వేసవి శిక్షణ శిబిరాలను విజయవంతం చేయాలి

నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని నగర కమిషనర్ జె అరుణ చెప్పారు. శుక్రవారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మే 1వ తేదీ నుంచి నిర్వహించనున్న వేసవి శిక్షణ కార్యక్రమాల నిర్వహణపై నిర్వాహకులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవిలో సెలవులు, ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకునేలా విద్యార్థులు, యువత, మహిళల కోసం ఈ వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. నిర్వాహకులు నిర్దేశించిన కోర్సుల్లో ఉత్తమ శిక్షణ అందించాలన్నారు. శిక్షణా తరగతులు విద్యార్థులు, యువత, మహిళలకు ఉపయుక్తంగా ఉండేలా శిక్షణ ఇవ్వాలని కోరారు. శిక్షణకు ఇప్పటికే 600 మంది నమోదు చేసుకున్నారని, శిక్షణ వివరాలను వీరికి త్వరలో తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం గోపి, కోర్సుల నిర్వాహకులు పాల్గొన్నారు.






## శ్రీకాళహస్తి నియోజకవర్గం అంతా ఒక్క బోరే..

# 'బోరు'మన్న..'జలకళ'

**ప్రజాశక్తి - శ్రీకాళహస్తి**

రైతు సంక్షేమం కోసం పథకాలు ప్రవేశపెడుతున్నామని ఆర్భాటం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అంతలోనే వారి ఆశలను అడియాసలు చేస్తోంది. ఉచితంగా బోర్లు వేస్తామని చెప్పిన పాలకులే వ్యయం భరించలేక అన్నదాతల పైనే ఆర్థికభారం మోపుతున్నారు. అందుకు నిదర్శనమే వైఎస్సార్ జలకళ పథకం. సకాలంలో సాగును ప్రోత్సహించే క్రమంలో మూడేళ్ల క్రితం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. చిన్న, సన్న కారు రైతులకు చెందిన నీటి సౌకర్యం లేని మెట్ట భూముల్లో ఉచితంగా బోర్లు సమకూర్చడమే దీని ఉద్దేశం. పథకం అమలుకు సంబంధించి ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం లబ్ధిదారులను కలవర పరుస్తోంది.

సాగునీటి ప్రాజెక్టులు లేని కరువు జిల్లాలో ఇబ్బందులను అధిగమించాలనే లక్ష్యంతో ప్రభుత్వం 2020, సెప్టెంబర్‌లో అర్హులైన రైతులకు ఉచితంగా బోర్లు వేయడం ద్వారా చేయూత అందివ్వాలని నిర్ణయించింది. ఉచితంగా బోరు వేసి, మోటారుతో పాటు విద్యుత్ సౌకర్యం కల్పించనుండడంతో రైతులు ఈ పథకం కోసం ఆసక్తి చూపారు. రెండున్నర ఎకరాల విస్తీర్ణం భూమి ఉన్న రైతులు, తక్కువ విస్తీర్ణం ఉన్న రైతులు గ్రూపుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిబంధనలకు లోబడి ఎందరు చేసుకున్నా పథకం లబ్ధి పొందేందుకు అర్హులేనని స్పష్టం చేశారు. జియాలజిస్ట్ స్వీయ పరిశీలన అనంతరం నీరు పడే ప్రాంతాలను గుర్తించి ఎంత లోతుకైనా బోరు వేసి రైతులకు ఉచితంగా అప్పగించాలి. అయితే ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం ధరల ప్రకారం కాంట్రాక్టర్లకు గిట్టుబాటు కావడం లేదన్న కారణంతో జిల్లాలో బోర్లు వేసే ప్రక్రియ మందగించింది. శ్రీకాళహస్తి, సత్యవేడు ప్రాంతాల్లో అడుగుకు రూ.110 బిడ్ వేసిన కాంట్రాక్టర్లు అది కాస్త గిట్టుబాటు కాకపోవడంతో రూ.140 డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ బోర్లు వేసినా ప్రభుత్వం నుంచి సకాలంలో బిల్లులు రాకపోవడంతో ముందుకు రాని పరిస్థితి.

**మూడేళ్లుగా అన్నదాత నిరీక్షణ**
**నిధుల్లేక పక్కన పెట్టిన సర్కార్**
**నియోజకవర్గంలో వందకే పరిమితం**
**కలవరపెడుతున్న తాజా నిబంధనలు**

**వేసిన బోర్లు కేవలం 200 మాత్రమే..**

తిరుపతి జిల్లా వ్యాప్తంగా 6952 మంది రైతులు వ్యవసాయ బోర్లకు జలకళ కింద దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో 5618 జియాలజిస్ట్ పరిశీలనకు వెళ్లాయి. అందులో 1468కి మాత్రమే జియాలాజిస్ట్ పూర్తి అయినది. వాటిల్లో 969 కి మాత్రమే నీటి వసతి ఉండే అవకాశం ఉందని గుర్తించారు. ఆ 969 దరఖాస్తులను కాంట్రాక్టర్లకు పంపగా ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా కేవలం రెండు వందల బోర్లు మాత్రమే కార్యరూపం దాల్చాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కేవలం ఒక్క బోరు మాత్రమే రైతు పొలంలో పడటం గమనార్హం.

**కలవర పెడుతున్న తాజా నిబంధనలు**

ఇప్పటివరకూ రైతు చేలో బోరువేశాక అక్కడ వరకూ విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అయ్యే ఖర్చు ఎంతైనా ప్రభుత్వమే భరించేంది. ఇందుకు రూ 6 లక్షల నుంచి రూ.8 లక్షల వరకూ ఖర్చు చేయాల్సిన పరిస్థితులున్నాయి. తాజా నిబంధనల మేరకు లైన్ ఏర్పాటుకు అయ్యే ఖర్చులో రూ.2 లక్షల వరకూ ప్రభుత్వం భరిస్తుందని, ఆపై ఎంత ఖర్చైనా అది లబ్ధిదారుడే భరించాలని స్పష్టం చేస్తూ ఈ మేరకు ఉన్నతాధికారులు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. గతంలో అర్హతలకు అనుగుణంగా ఎంత మంది దరఖాస్తు చేసుకున్నా పథకం వర్తింపచేసేవారు. ప్రస్తుత నిబంధన మేరకు గతేడాది ఏప్రిల్ నుంచి నియోజకవర్గానికి కేవలం 100 బోర్లనే పరిమితం చేశారు.

### ఏటా కన్నీటి సాగే: గంగరాజు, రైతు, శ్రీకృష్ణాపురం



నాకు మూడెకరాల భూమి ఉంది. 20 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నా. నీటి సౌకర్యం లేక ఏటా కన్నీటి సాగు చేస్తున్నా. ఈ గండం నుంచి గట్టెక్కాలని జలకళ బోరుకు దరఖాస్తు చేసుకున్నా. మూడేళ్లు గడుస్తున్నా అతీగతీ లేదు. ప్రభుత్వం వెంటనే బోర్లు వేసి పేద రైతులను ఆదుకోవాలి.

# తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు: జడ్పీ ఛైర్మన్

**ప్రజాశక్తి-వి.కోట:** వేసవి దృష్ట్యా మండలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వివిధ శాఖల అధికారులతో అభివద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలో గహనిర్మాణాల పురోగతి, ఆర్డబ్ల్యు ఎస్, ఉపాధి హామీ, నాడు నేడులో సచివాలయాల నిర్మాణాలు, రైతు భరోస కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌ల నిర్వహణ తదితర శాఖల పనితీరు, వారు అందిస్తున్న సేవలు గురించి గహనిర్మాణ



లబ్ధిదారులకు బిల్లులు సకా లంలో అందించి నిర్మాణాలకు సహకరించాలని అధికారు లకు సూచించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సర్పంచులు, గ్రామ సచివాలయాల సిబ్బందిని సమన్వయపరచుకొని ముందుకెళ్లాలని అధికారులకు సూచించారు. సచివాలయాల్లో ప్రభుత్వ సేవలు మరింత మెరుగ్గా అందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మహేష్, ఎంఈఓ చంద్రశేఖర్, వీఆర్‌ఏఐ శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ రామచంద్ర, ఏపీవో అశోక్ రెడ్డి, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరా పునరుద్ధరణ

### ప్రజాశక్తి వార్తకు స్పందన



**ప్రజాశక్తి-సోమల:** మండలంలోని నెల్లిమంద పంచాయతీ బురుజుపల్లి గ్రామంలో వారం రోజులుగా తాగునీటి బోరు మోటారు మరమ్మతుకు గురైంది. దీంతో గ్రామంలోని 50 కుటుంబాల వారు సమీప వ్యవసాయ బోరుబావుల నుంచి నీరు తెచ్చుకుంటున్నారని, పంచాయతీ వారు వెంటనే స్పందించి బోరు మోటారు బాగు చేయించాలన్న ప్రజాశక్తి వార్తకు స్పందించిన ఈఓఆర్‌డీ గఫూర్ శుక్రవారం బాగు చేసిన మోటారును బోరులో దించి పైపులు అమర్చి తాగునీటి సరఫరాను పునరుద్ధరించినట్టు తెలిపారు. తాగునీటి సరఫరా మెరుగుపడటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి



**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:** ఆర్‌టిఐ, లోకాయుక్తా, డిసిప్లినరీ కేసులను త్వరగా పరిష్కరించేలా ప్రభుత్వ ప్లీడర్‌తో మాట్లాడి చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ సిఇఒ ప్రభాకర్‌రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆర్‌టిఐ, కోర్టు, డిసిప్లినరీ కేసుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసులపై వెంటనే వకాలత్ ఫైల్ చేసి కౌంటర్ అఫిడివిట్ వేసే కేసులను త్వరగా పరిష్కరించుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జడ్పీ పరిపాలనాధికారులు బాలాజీ, చంద్రశేఖర్ రెడ్డి, లోకేష్, శ్రీనివాసులు, సురేంద్ర బాబు, రమణ ప్రకాష్, నాగమణి, ప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

## 30న ఉచిత కంటివైద్య శిబిరం

**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:** ఈనెల 30వ తేదీ స్థానిక రాములవారి గుడి సమీపంలోని జైన్ ప్రార్థనా మందిరంలో ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించనున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో జైన్ సంఘం ప్రతినిధి సుభాష్ జైన్ పేర్కొన్నారు. తిరుపతి అరవిందో కంటి ఆసుపత్రి వారు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఆపరేషన్లకు ఎంపికైన వారికి ఉచిత భోజనం, రవాణా ఖర్చులతో ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. చిత్తూరు పరిసర ప్రాంతాల్లోని ప్రజలు ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వైద్య పరీక్షల కోసం ఆధార్‌కార్డు జిరాక్స్ ఖచ్చితంగా తీసుకురావాలని కోరారు.

## వైభవంగా సరస్వతి పూజ



**ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి:** మండలంలోని గంగినాయనపల్లి ఎంపీయూపీ స్కూల్‌లో శుక్రవారం ప్రధానోపాధ్యాయురాలు లావణ్య, స్థానిక సర్పంచ్ రేణుక శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో 5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ రెడ్డప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా పురోహితులతో ఉదయం సరస్వతి పూజ నిర్వహించి, హోమం చిత్రపటాన్ని వేసి అందులో విద్యార్థులచే దీపారాధన చేసి విద్యార్థులకు, పాఠశాలకు చేరుకున్న తల్లిదండ్రులకు తీర్థ ప్రసాదాలు అందించి సరస్వతీ పూజా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు, గ్రామస్తులకు విందు భోజనం నిర్వహించారు. కార్యక్రమంలో తీర్థం ప్రధానోపాధ్యాయులు రెడ్డప్ప, పాఠశాల ఛైర్మన్, సర్పంచ్ రేణుక శంకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాధా, వీఆర్‌ఏ పద్మావతి, పంచాయతీ ఆరోగ్య సిబ్బంది, వెంగంవారిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశి కుమార్, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలి



**ప్రజాశక్తి-సోమల:** మండలంలోని రైతులు నూతన సాంకేతిక పద్ధతులతో పంటలు సాగు చేసి వ్యవసాయాన్ని అభివృద్ధి పథంలో ఉంచి ఆర్థికంగా పైకి ఎదగాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనంలో మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఛైర్మన్ అరుణమ్మ, కమిటీ సభ్యులు పాల్గొని సోమల సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న మార్కెట్ కమిటీ భవనాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకునేందుకు అధికారులు చూడాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి సన్మానం



**ప్రజాశక్తి-సోమల:** మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదవ తరగతి చదివి ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో జిల్లాలో ఫస్ట్ ర్యాంకు సాధించిన పూజిత అనే విద్యార్థినిని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బందం శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో 470కి 463 మార్కులు సాధించి జిల్లాలోనే టాపర్‌గా నిలవడం, తమ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి ఈ ఘనత సాధించడం పాఠశాల కి గర్వకారణంగా ఉందని ప్రధానోపాధ్యాయులు హరి నారాయణ రెడ్డి అన్నారు. కాగా విద్యార్థి తండ్రి రవీంద్ర బాబును కూడా ఈ సంద ర్భంగా ఉపాధ్యాయ బందం సన్మానించారు. అనంతరం పూజిత మాట్లాడుతూ పేద రైతు కుటుంబం నుంచి పుట్టి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రోత్సాహంతో తాను ఈ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణ పనులు త్వరగా పూర్తి చేయండి: జాయింట్ కలెక్టర్

**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:** చిత్తూరు-తచ్చూరు జాతీయ రహదారికి భూసేకరణకు సంబంధించి పరిహారం కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ ఆర్డీఓ రేణుకతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు-తచ్చూరు రహదారికి సంబంధించి పిచ్చాటూరు, నగిరి, శ్రీరంగరాజపురం, గంగాధర నెల్లూరు, చిత్తూరు మండలాల్లో పెండింగ్‌లో ఉన్నాయని ఎటువంటి అవరోధాలు లేని ఫైళ్ళను 3 రోజుల లోపున పూర్తి చేయాలని, మిగతా వాటికి సంబంధించి వేగంగా పరిష్కారం చేయాలనన్నారు. భూసేకరణ ఆలస్యం కావడంతో ఇంకా కొన్ని ప్రాంతాలలో పనులు జరగడం



లేదనన్నారు. క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ రేణుక, పిచ్చాటూరు తహశీల్దార్ పుల్లారెడ్డి, ఎస్‌ఆర్ పురం తహశీల్దార్ లోకానాథం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గృహనిర్మాణాలపై ప్రత్యేక పర్యవేక్షణ

**ప్రజాశక్తి-పాలసముద్రం:** మండల పరిధిలో ప్రభుత్వం మంజూరు చేసిన గృహ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసన్ తెలిపారు. శుక్రవారం బాలకష్ణాపురం గ్రామ సచివాలయంలో హౌసింగ్ ఏఈ మధు సమక్షంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్, వాలంటీర్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ బాలకష్ణాపురం గ్రామ సచివాలయ పరిధిలో ప్రభుత్వం మంజూరు చేసిన గృహనిర్మాలు ఎన్ని, వాటిలో పనులు పూర్తయినవి, పూర్తికానివి ఎన్ని వాటి లిస్టులను అడిగి తెలుసుకున్నాడు. ప్రభుత్వం సకాలంలో బిల్లు, ఉచితంగా ఇసుక, తక్కువ ధరకు ఒక సిమెంటు ఇస్తున్నది, ఇంకెందుకు లబ్ధిదారులు గృహ



నిర్మాణ పనులు చేసుకోకుండా ఉన్నారని అడిగారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రసాద్ సేవలు ప్రశంసనీయం

### ఎంఈవో విజయకుమార్

**ప్రజాశక్తి-కార్వేటినగరం:** మండల పరిధిలోని నిశ్శంకదుర్గం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ సేవలు అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి ఎ.విజయకుమార్ అన్నారు. నిశ్శంకదుర్గంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ శుక్రవారం పదోన్నతిపై టీకేఎం పేట ఉన్నత పాఠశాలకు వెళుతున్న ప్రసాద్‌ను గ్రామస్తులు, పలువురు స్థానిక నాయకులు ఎంఈఓ విజయకుమార్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో ఎనలేని సేవలు అందించారని, ప్రభుత్వం అమలు చేస్తున్న



ఆంగ్లమాధ్యమాన్ని సంపూర్ణంగా విద్యార్థులకు అందించి ప్రతి విద్యార్థి ఆంగ్లంలో రాయడం, చదవడం, మాట్లాడడం నేర్పించిన ఘనత ప్రసాద్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో డీఎం పురం హెచ్‌ఎం నమశ్శివాయ, ఏఈ నాగభూషణం, పాఠశాల హెచ్‌ఎం సురేష్, ఎస్‌ఎంసీ కమిటీ ఛైర్మన్ బాబు, దుర్గం యువత పాల్గొన్నారు.

## 2024 ఎన్నికలకు పూర్తిస్థాయిలో సమాయత్తం కావాలి

### మాజీ మంత్రి అమరనాథ రెడ్డి

**ప్రజాశక్తి-పలమనేరు:** రానున్న ఎన్నికలకు పూర్తి స్థాయిలో టీడీపీ శ్రేణులు సమాయత్తం కావాలని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్ర వారం పలమనేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలోని క్లస్టర్, యూనిట్, బూత్, పంచాయతీ, మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులకు మాజీ మంత్రి అమరనాథ రెడ్డి అధ్యక్షతన సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌టిఎస్, టెలిగ్రామ్, మన టీడీపీ యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు దశరథాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరనాథ రెడ్డి మాట్లాడుతూ సాంకేతికంగా పూర్తిస్థాయిలో శిక్షణ తీసుకోవల



సిన ఆవశ్యముందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై వైసీపీకే వారు గెలవడం కష్టం అనే అనుమానాలు ఉన్నా యన్నారు. కార్యక్రమంలో వి.కోట మండల అధ్యక్షులు రంగనాథ్, కిషోర్ గౌడ, సోమశేఖర్ గౌడ్, ఆనంద్, నాగరాజు రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్‌బిసి కుట్టి, సీనియర్ నాయకులు రామ చంద్రనాయుడు, చౌడప్ప, జగదీష్ నాయుడు, నాగభూషణం పాల్గొన్నారు.

**వివేకా హత్య కేసు దోషులను కఠినంగా శిక్షించాలి:** కడప మాజీ మంత్రి వైఎస్ వివేకా నంద రెడ్డి హత్య కేసు టీడీపీపై రుద్దే ప్రయత్నానికి నేటితో తెరపడనుందని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి తెలిపారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి వివేకానంద హత్య కేసు అంశంపై స్పందించారు.

## ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైసీపీదే: ఎమ్మెల్యే



**ప్రజాశక్తి-పెద్దపంజాణి:** రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగిస్తూ అర్హులైన లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వానిదేనని, ఎమ్మెల్యే వెంకటే గౌడ, జడ్పి ఛైర్మన్ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని బొమ్మరాజుపల్లి పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎన్.వెంకటేగౌడతో కలిసి జడ్పి ఛైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొమ్మరాజుపల్లి గ్రామంలో అష్టకాలభైరవ ఆలయాన్ని స్థానిక నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. నవరత్నాలు-సంక్షేమ పథకాల ద్వారా అందుతున్న లబ్ధిని, జరుగుతున్న అభివద్ధి పనులను ప్రతి గడపలో వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప, ఎఎంసి ఛైర్మన్ హేమంత్ రెడ్డి, జడ్పిటిసి సుష్మ కీర్తి, ఎంపీడీఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, మండల కన్వీనర్ బాగా రెడ్డి, వైస్ ఎంపిపి జీడీ బాబు, సర్పంచులు పాల్గొన్నారు.

**గంగాధర నెల్లూరు:** సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధిచేకూరినట్లు డిప్యూటీ సీఎం నారాయణస్వామి శుక్రవారం అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆంబోధరపల్లె పంచాయతీ ఎల్ఎన్ కండిగలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్ర కార్యాలయాలకు కొత్తగా నిర్మించిన పక్కా భవనాలను వైసీపీ నేతలు, అధికారులతో కలిసి డిప్యూటీ సీఎం ప్రారంభించారు. సచివాలయ భవనస్థల విరాళదాత ఎర్రమరెడ్డి ఆంజినేయులు రెడ్డి, మండల రైతు, ఆర్బీకే యూనియన్ ఛైర్మన్ పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసి బిడ్డను కాపాడండి

**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:** ఆర్థిక సాయం చేసి బిడ్డను కాపాడాలని చిత్తూరు నగరం న్యూ బాలాజీ కాలనీకి చెందిన ఓ తల్లి కోరింది. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో బాలుడు తల్లి షమీమ్ మాట్లాడుతూ తన కుమారుడు అబ్దుల్ రెహమాన్ బాషా పుట్టుకతో కాలేయం, గుండె సమస్యతో బాధపడుతున్నట్లు చెప్పారు. చిన్నప్పటి నుంచి నిత్యం ఆసుపత్రికి తీసుకెళ్తున్నామని, ఇప్పటి వరకు రూ.లక్షలు ఖర్చు చేశామన్నారు. ప్రస్తుతం బాలుడికి తిన్న వెంటనే రక్తపు వాంతులు అవుతున్నాయని తెలిపారు. చికిత్స కోసం వేలూరు సీఎంసీ ఆసుపత్రికి తీసుకెళ్లగా, అడ్మిట్ చేసి వైద్య పరీక్షలు చేయాల్సి ఉంటుందని వైద్యులు చెప్పారు. చికిత్సకు రూ.లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారని, తమకు అంత స్తోమత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ బిడ్డ వైద్య చికిత్సకు సాయం చేయాలని ఆమె వేడుకున్నారు. బాధితుల సెల్ నెంబర్ 9014204783, 9966102098.

## 'జూన్ లోపు నాడు-నేడు పనులు పూర్తిచేయాలి'

**ప్రజాశక్తి-నగరి:** నాడు నేడు పనులు జూన్ 12లోపు పూర్తిచేయాలని గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య విభాగం ఎస్ఈ పి.శంకర్ బాబు అన్నారు. శుక్రవారం నగరి సబ్‌డివిజన్ కార్యాలయం నందు వివిధ పథకాల కింద మంజూరు అయిన పనుల పురోగతిపై నగరి, నిండ్ర, విజయపురం ఎఇ, డిఇఇ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరి, విజయపురం మండలంలో జరుగుతున్న నాడు-నేడు పనులను పర్యవేక్షించారు. నాడు నేడు కింద మంజూరైన తాగునీరు, వంటగది, మేజర్-మైనర్ రిపేర్లు, టాయిలెట్ నిర్మాణం, పెయింటింగ్, విద్యుత్ మొదలైన వాటి ప్రాధాన్యతా పనులను జూన్ 12 లోగా పూర్తి చేసి విద్యార్థులకు పాఠశాలను సౌకర్యవంతం చేయాలన్నారు. నాడు నేడు పనుల కోసం ఖర్చుపెట్టే రివాల్వింగ్ ఫండ్ ఖర్చుచేసే కొద్దీ తిరిగి జమ అవుతుందన్నారు. నాడు నేడు కింద మంజూరు అయిన అన్ని పనులను ఎటువంటి నాణ్యతా లోపం లేకుండా సకాలంలో పూర్తిచేయాలన్నారు. నగరి, నిండ్ర, విజయపురం మండలంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరవుతున్న ప్రభుత్వ ప్రాధాన్యత కల్గిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులకు నిధులు మంజూరు అయిందని నిధులకు



కొరత లేదన్నారు. అనంతరం జల జీవన్ మిషన్ నందు మంజూరు అయిన రక్షిత నీటి సరఫరా పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. పనులకు నిధులు కొరత లేనందున చెల్లింపులలో ఎటువంటి జాప్యం ఉందని తెలియజేశారు. ప్రతిసచివాలయంలో ఎస్బిఎం నిధుల ద్వారా కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల నిర్మాణం చేపట్టడమైందన్నారు. అన్ని త్వరితగతిన పూర్తి చేయవలెనని సూచించారు. కార్యక్రమంలో డీఈఈ యంఆర్. సతీష్ కుమార్ ఏఈలు ఆర్. శైలేంద్ర, కెవి.శ్రీకాంత్, కె.అంజేరయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నియామకం



**ప్రజాశక్తి-రొంపిచెర్ల:** ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు మదిరె రంగ సాయి రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 142 అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను నియమించారు. అందులో భాగంగా చిత్తూరు డివిజన్‌కు హ్యూమన్ రైట్స్ ఇన్‌ఛార్జ్‌గా రొంపిచెర్లకు చెందిన దేవులపల్లి అశోక్ కుమార్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పి.సాయి కుమార్, రాష్ట్ర న్యాయ విభాగం అధ్యక్షులు షేక్ ఖాజా మొయినుద్దీన్, రాష్ట్ర ఆర్టీఐ విభాగం అధ్యక్షులు సూర్య నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు అంజి రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవి నాయక్, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పి మనీషా రాజ్, వీర బ్రహ్మచారీ, కాశీ రుద్ర తదితరులు పాల్గొన్నారు.

## 'వైసిపి పతనం ఖాయం'



**ప్రజాశక్తి-వెదురుకుప్పం:** రాష్ట్రంలో అరాచక పాలన, పోలీసుల బెదిరింపులు ఎంతో కాలం సాగవని ప్రజలు గమనిస్తున్నారని వైసీపీ పతనం ఖాయమని టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పి.మోహన్ మురళి అన్నారు. శుక్రవారం వెదురుకుప్పం మండలం నల్లవెంగనపల్లి పంచాయతీలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికీ వెళ్లి గ్రామస్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహయాదవ్, యూనిట్ ఇన్‌ఛార్జ్ పి.రాజారెడ్డి, బూత్ కన్వీనర్లు వరప్రసాద్, కుమార్, నియోజకవర్గ టిఎన్‌టియుసి అధ్యక్షులు గాలి బాబు నాయుడు, మాజీ ఎంపీటీసీ గాలి నాదముని నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లు ప్రారంభం



**ప్రజాశక్తి-పలమనేరు:** రూరల్ మండలంలోని కొలమాసనపల్లి పీహెచ్‌సీ కేంద్రంలో వాటర్ ఎయిడ్ సంస్థ వారిచే సుమారు రూ.2.40 లక్షలతో ఆసుపత్రికి వచ్చే రోగుల సౌకర్యార్థం నిర్మించారు. పూర్తి చేసిన మరుగుదొడ్లను డాక్టర్ మల్లికార్జున్ రెడ్డికి శుక్రవారం అప్పగించారు. కార్యక్రమంలో ఇంటర్ నేషనల్ స్వచ్ఛంద జిల్లా కో ఆర్డినేటర్ మధుసూధన్, ఇంజినీర్లు అరుణ్ కుమార్, డాక్టర్ ఆనౌహి, మండల ఆరోగ్య విస్తరణాధికారి జయశంకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 'లోక్ అదాలత్‌లో కేసులకు సత్వర పరిష్కారం'



**ప్రజాశక్తి-పలమనేరు:** లోక్ అదాలత్‌తోనే కేసులకు సత్వర పరిష్కారం అవుతుందని పలమనేరు సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీనివాస రావు శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో జడ్జి మాట్లాడుతూ మే 13 వ తేదీన జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌లో ఎన్నో ఏళ్లుగా పెడింగ్‌లో వున్న కేసులకు సంబంధించిన వారు న్యాయ వాధులతో కలిసి ఇరు పార్టీలు ఆవేశాలకు గురికాకుండా సమన్వయంతో కోర్టుల చుట్టూ తిరగకుండా సమయాన్ని వధా చేయకుండా రాజీమార్గాన్ని ఎన్నుకుని కేసులను పరిష్కరించుకొని కుటుంబ సభ్యులతో కలిసి జీవనాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. కావున మెగా లోక్ అదాలత్ ను బార్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ శాఖ అధికారులు విజయవంతం చేయడానికి తమ వంతు కృషి చేయాలని తెలిపారు.

## దాడి ఘటనలో కేసు నమోదు

**ప్రజాశక్తి-సోమల:** మండలంలోని కందూరు పంచాయతీ చొప్పన్నగారిపల్లి గ్రామానికి చెందిన అన్నదమ్ముల మధ్య భూతగాద కారణంగా ఈనెల 24వ తేదీ ఘర్షణ పడి దాడి చేసుకున్నారు. దాడి నేపథ్యంలో అన్నపై తమ్ముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అయితే ఇదే సంఘటనలో తమ్ముడు చలపతి తన అన్న ఆయన వెంకట మల్లయ్య కుటుంబ సభ్యులపై దాడి చేసినట్టు ఈ దాడిలో రెడ్డమ్మ, వీరభద్ర, కుసుమకుమారి, వనజలు దాడి చేశారని వెంకట మల్లయ్య కుమారుడు రమణ ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు స్థానిక పోలీసులు తెలిపారు.

## జిల్లా స్థాయిలో క్రీడాకారుల ఎంపిక

**ప్రజాశక్తి-నగరి:** రోజా ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలకు ఈ నెల 30వ తేదీ నుంచి క్రీడాకారులను ఎంపిక చేయనున్నారు. స్థానిక కేవీకే క్రీడామైదానంలో నిర్వహించే పోటీలలో క్రీడాకారుల ఎంపిక జరగనుంది. శాప్ క్రికెట్ కోచ్ బాబు తెలిపిన వివరాల మేరకు...పురుషులకు సంబంధిత క్రికెట్ మ్యాచ్‌లకు గాను అండర్-16, 19 విభాగాల్లో క్రీడాకారులను ఎంపిక చేయనున్నారు. 2007, సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 2009, సెప్టెంబర్ 1వ తేది లోపు పుట్టిన వారు అండర్-16 విభాగంలోను, 2004, సెప్టెంబర్ 1వ తేది నుంచి 2007 సెప్టెంబర్ 1వ తేది లోపు పుట్టిన వారు అండర్-19 విభాగం ఎంపికలో పాల్గొనడానికి అర్హులు. ఎంపికకు పాల్గొనేవారు తెల్లని దుస్తులతో సొంత క్రీడా సామాగ్రితో పాటు ఆధార్ కార్డు, ఫారం 5, జనన ధృవీకరణ పత్రం తీసుకురావాలి. ఎంపికైన వారికి ఈ వేసవిలో నిర్వహించనున్న క్రికెట్ శిక్షణా శిబిరంలో ఉచిత శిక్షణ అందిస్తారు. ఉత్తమ ప్రతిభ చూపిన వారికి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలో పాల్గొనడంతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుంది. వివరాలకు వ్యాయామ ఉపాధ్యాయులు లోకనాథం (8919633411), కభాకరన్ (8056116301), క్రికెట్ కోచ్ బాబు (8248110288) లను సంప్రదించాలి.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాశక్తి-నగరి:** ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీవో కష్ణవేణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ పరిధిలో 2 పోస్టులు, మండల పరిధిలో 4 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. మండలంలోని వీకేఆర్ పురంలో అంగన్‌వాడీ కార్యకర్త (ఎస్టీ)1, అంగన్‌వాడీ సహాయకురాలు (ఎస్టీ)1, గుండ్రాజుకుప్పం దళితవాడలో అంగన్‌వాడీ కార్యకర్త (ఎస్సీ)1, అంగన్‌వాడీ సహాయకురాలు (ఎస్సీ) 1, మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్‌లో అంగన్‌వాడీ సహాయకురాలు (ఓసీ) 1, టీఆర్ కండ్రిగ అంగన్‌వాడీ సహాయకురాలు (బీసీబీ) 1 ఖాళీలు ఉన్నాయన్నారు. ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 10వ తరగతి పాసై స్థానిక వివాహిత మహిళ అయి ఉండాలన్నారు. 21-35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులు దరఖాస్తుతో పాటు 10వ తరగతి మార్కుల జాబితా, ఆధార్, రేషన్‌కార్డు, కుల, నివాస ధృవీకరణ పత్రాలు గెజిటెడ్ అధికారిచే ధృవీకరించి జతపరచాలన్నారు. ఈ నెల 29 నుంచి మే నెల 13వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు నగరి ఐసీడీఎస్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

## పాడి రైతులకు చేయూతనిస్తాం: ఈడీ




**ప్రజాశక్తి-యాదమరి:** పాడి రైతుల ఆర్థిక అభివృద్ధికి చేయూతనిస్తామని మోడల్ డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిన్నమనేని సాయి కిరణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని మోడల్ డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్ చిల్లింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన డెయిరీ 31 వార్షికోత్సవం సందర్భంగా పాడి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి కిరణ్ మాట్లాడుతూ పాడి రైతులకు మార్కెట్‌లో అధిక ధరలు కల్పించేందుకు కషి చేస్తామని, పశువులకు అవసరమైన దాణా, మిశ్రమాలను సబ్సిడీ ధరలకు అందిస్తామని స్పష్టం చేశారు. అనంతరం పాడి రైతులకు బహుమతులు అందజేశారు. సీఈవో రమేష్, జనరల్ మేనేజర్ రామకష్ణ, మేనేజర్ వరప్రసాద్, సూపర్‌వైజర్లు జయచంద్ర, సిబ్బంది, ఏజెంట్లు, పాడి రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల పరిశీలన



పాలసముద్రం

**ప్రజాశక్తి-పాలసముద్రం:** జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో జరుగుతున్న పనుల వద్ద తప్పకుండా ఏపీడీ సుబ్రమణ్యం తెలిపారు. శుక్రవారం తిరుమల రాజపురం పంచాయతీలో జరుగుతున్న ఉపాధి పనులను ఏపీఓ బాల క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో బాల మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉన్నతాధికారుల ఆదేశం మేరకు పనులు జరుగు ప్రదేశంలో తప్పకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండాలని తెలిపారు. అనంతరం తిరుమలరాజపురం సర్పంచ్ జీవిత భాస్కర్, ఏపీవో బాలా చేతుల మీదుగా కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

**గుడిపల్లి:** మండలంలోని పచార్లపల్లి గ్రామంలో చేస్తున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ రమణ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కూలీలతో మాట్లాడుతూ మీకు ఎంత కూలి అందుతుంది, అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారా లేదా అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు.